శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆమనగల్లు, సెప్టెంబర్ 30 : పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 13 దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారీ, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, సభ్యులు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యానాయక్

కడ్తాల్, సెప్టెంబర్ 30: మండల పరిధిలోని గాస్గుమల్లతండాలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జా భవానీ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సోమవారం సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యానాయక్ రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో జాన్యానాయక్, రూప్‌సింగ్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

చేవెళ్లకు చేరిన సైకిల్ యాత్ర

ఎమ్మెల్యే మొంటు సోలంకితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 30: మధ్యప్రదేశ్ సెండ్వా నియోజకవర్గ ఎమ్మెల్యే మొంటు సోలంకి సెండ్వా నుంచి తిరుపతికి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి సైకిల్ యాత్ర చేవెళ్లకు చేరుకున్నది. ఈ సైకిల్ యాత్రకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఘనంగా స్వాగతం పలికి భోజన సదుపాయాలు, రాత్రి బస ఏర్పాట్లు చేశారు.

విజయవంతం చేయాలి

చేవెళ్ల రూరల్: ఉపాధ్యాయుల పాత్ర, విద్యా సదస్సు, చేవెళ్ల శాసనసభ నియోజకవర్గ ఉపాధ్యాయ, అధ్యాపకుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య సూచించారు. మల్కాపూర్ గేట్ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పంట రుణమాఫీ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా చైర్మన్ సత్తయ్య

మంచాల, సెప్టెంబర్ 30: దసరా పండుగలోపు అర్హులందరికీ పంటరుణాలు అందజేసి అండగా నిలుస్తామని సహకార సంఘం బ్యాంకు జిల్లా చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. సోమవారం మంచాల సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట రుణమాఫీ కాని రైతుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు సేకరించారని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి మాధవీలత, డైరెక్టర్లు రాంరెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాలరావు, జెనిగ వెంకటేష్, పంది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చర్యలు

తహసీల్దార్ కార్యాలయం వద్ద అక్రమ కట్టడాలను జేసీబీతో కూలుస్తున్న అధికారులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 30: ప్రభుత్వ స్థలాలు, రోడ్లను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని షాద్‌నగర్ మున్సిపల్ టీపీవో శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అక్రమంగా వెలిసిన డబ్బాలు, నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చి వేయించారు. అనంతరం మాట్లాడుతూ.. షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రామాలయంలో బతుకమ్మ సంబురాలు

షాబాద్ రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30 : షాబాద్ మండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు ఏర్పాటు చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

దేవునిఎర్రవల్లిలో..

చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామ రెవెన్యూలోని వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటాపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ రాచర్ల నరేశ్, ప్రిన్సిపాల్ ప్రియాన్ని, యాజమాన్య కమిటీ సభ్యులు నరేశ్, లావణ్య, మౌనిక, వైస్ ప్రిన్సిపాల్ వేణు కుమార్, ఉపాధ్యాయులు శశికళ, భార్గవి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, అక్షిత, లేఖ, అపర్ణ, మాధవి, భవాని, పురుషోత్తం, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

చేవెళ్లరూరల్ : పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం నుంచి కుంట్లూరు మార్గంలో బస్సు వసతులు లేకపోవడంతో ఆ మార్గంలో ఉన్న విద్యా సంస్థలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు వాహనాలను ఆపి ఎక్కువ మంది ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.

– పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 30

పరిసరాల శుభ్రతే ముఖ్యం

- శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్
- గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ

చేవెళ్లరూరల్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ఆమనగల్లు :కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి నరేందర్

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీలోని 6వ వార్డు నుంచి 13వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమం మున్సిపల్ వైస్‌చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఆనంద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిపరాల శుభ్రత అందరి బాధ్యత

మంచాల, సెప్టెంబర్ 30: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని కాగజ్‌ఘట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థుల కు పరిసరాల శుభ్రత, మొక్కలు నాటితే కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఏపీవో వీరాంజనేయులు సూపరింటెండెంట్ అబ్దుల్‌అజీమ్, ఈసీ నాగమణి, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు

ఆమనగల్లు, సెప్టెంబర్ 30: స్వచ్ఛతా హీ సేవలో భాగంగా సోమవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వసంత, మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి నరేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30: క్రీడలతో మానసికోల్లాసం చేకూరుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షాద్‌నగర్ తాలుకా స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో మనోహన్, నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజు, ప్రకాశ్, ముబారక్‌ఖాన్, రమేశ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య రాకుండా చూడాలి

షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 30: ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మిషన్ భగీరథ నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంటర్ ఎస్ఈ అంజనేయులు, ఈఈ రాజేశ్వర్, డీఈ అబ్దుల్ బారి, గ్రిడ్ డీఈ సందీప్, ఏఈలు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్టు వాడకంపై శిక్షణ

చరికొండలో గీతకార్మికులకు ట్రైనింగ్ ఇస్తున్న సిబ్బంది

కడ్తాల్, సెప్టెంబర్ 30: కల్లు గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆమనగల్లు ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చరికొండ గ్రామంలో సోమవారం బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ శాఖలు కలిసి వీటి వాడకంపై గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ మాట్లాడుతూ ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని నాలుగు మండలాలకు మొదటి విడుతగా 75 కాటమయ్య రక్షణ కిట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగా చరికొండలో 47 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణప్రసాద్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారి మాధవరెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ చేగూరి భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 30 : రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలని చైర్మన్ చేగూరి భరత్ కుమార్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన జరిగిన మహాజన సభలో సంఘం వ్యవహారాలు, జమాఖర్చుల నివేదికను మేనేజర్ ఐలేష్‌యాదవ్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం కృషి చేస్తున్నదన్నారు. అనంతరం సంఘం పరిధిలోని 21 గ్రామాల్లో వాయిదాలు సక్రమంగా చెల్లించిన రైతులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ మల్లమ్మాజంగమయ్య యాదవ్, డైరెక్టర్లు గుండె బాలనర్సమ్మ, లక్ష్మమ్మ, చిన్నయాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బాలనర్సింహా, రాములు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

బతుకమ్మ కుంటను పునరుద్ధరించాలి

తహసీల్దార్ సురేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సింగాపురం కాలనీవాసులు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురం వార్డులో ఆడపడుచులు బతుకమ్మ ఆడుకోడానికి వీలుగా గతంలో ఉన్న బతుకమ్మ కుంటను పునరుద్ధరించాలని వార్డు ప్రజలు కోరారు. సోమవారం వార్డు ప్రజలు శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేందర్‌కు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1, 9, 10వార్డుల్లోని సర్వే నం.390లో బతుకమ్మ కుంట ఉండేదని, ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ రోజు ఆడపడుచులు బతుకమ్మ ఆడిన తర్వాత ఆ కుంటలోనే వేసేవారని తెలిపారు. గతేడాది పండగ తర్వాత ఆ కుంటను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మూసి వేశారని, దాన్ని మళ్లీ వాడుకలోకి తీసుకురావాలని కోరారు. మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సింగాపురం కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, దేవయ్య, మల్లేశ్, సురేష్, శ్రీశైలం, నరహరి తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 30: ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బదిలీపై వెళ్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పనితీరుతోనే పేద విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారని అన్నారు. కొందుర్గు పాఠశాలలో విధులు నిర్వహించిన రత్నమాల, ప్రసాద్, లక్ష్మి, అప్పలరాజును సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో గాయత్రి, నాయకులు కృష్ణారెడ్డి, గోపినాథ్, వెంకట్‌రెడ్డి , సుధాకర్‌గౌడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మైదానం పేరుతో మట్టి వ్యాపారం

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కొందుర్గు గ్రామస్తులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 30: మైదానం చదును పేరుతో కొందుర్గు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో నుంచి కొందరు వ్యక్తులు ప్రైవేట్ వెంచర్లకు మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని కొందుర్గు గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు, పలువురు గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో కొందుర్గు మండల కేంద్రంలో కొనసాగుతున్న అక్రమ మట్టి వ్యాపార కార్యకలాపాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు రూపంలో వివరించారు. మట్టిని విక్రయించిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఛత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు తెలిపారు.

ఆలయానికి వెండి మకరతోరణాలు అందజేత

వెండి మకరతోరణాలను అందజేస్తున్న వ్యాపారి ఆకుల వెంకటేశంఅరుణ దంపతులు

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30: స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయానికి పట్టణానికి చెందిన వ్యాపారి ఆకుల అరుణావెంకటేశం దంపతులు సుమారు రూ. 9లక్షలు విలువ చేసే వెండి ప్రభ (మకరతోరణాలు)లను సోమవారం అందజేశారు. తమ కుమారుడు ఆకుల రాఘవేంద్ర జ్ఞాపకార్థం ఆలయంలోని మహాలక్ష్మిదేవి, గణనాథుడికి వెండి మకరతోరణాలను చేయించినట్లు తెలిపారు. వెండి మకరతోరణాలను ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు యాదగిరిశేకు అందజేశారు. ఈ సందర్భంగా దంపతులకు ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మురళీ, వెంకటేశ్, వజ్రలింగం, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, పెద్ది రామ్మోహన్, వినోద్, ప్రదీప్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది

నందిగామ, సెప్టెంబర్ 30: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నందిగామ ఎంపీడీవో సుమతి అన్నారు. నందిగామలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పోషన్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుమతి హాజరై మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్, మండల వైద్యాధికారి ప్రవంతి, ఇన్‌చార్జి ఏఈవో శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో సుమతి

నందిగామ, సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎంపీడీవో సుమతి మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో తేజ్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయుడు మనోహర్ పాల్గొన్నారు.

జై భీమ్ యువజన సంఘం నూతన కమిటీ

నూతనంగా ఎన్నికైన జై భీమ్ యువజన సంఘం కమిటీ సభ్యులు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30 : షాబాద్ మండల పరిధిలోని అంతారంలో జై భీమ్ యువజన సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్లకాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కడుమూరు జగన్, ఉపాధ్యక్షులుగా మన్మారి మహేందర్, ఈదులపల్లి రాజు, నర్సింహులు, భీంరావు, కోశాధికారిగా ఈదులపల్లి మహేశ్, సలహాదారులుగా దర్శనాల బుచ్చయ్య, దర్శనాల, కృష్ణయ్య, దర్శనాల, జంగయ్య, బండి జంగయ్య, కొత్తూరు యాదయ్య, ఎర్ర పద్మారావు, మన్మరి రాములు, సభ్యులుగా కడుమూరు మల్లయ్య, కృష్ణయ్య, శ్రీకాంత్, కుమార్, సంజీవ, నర్సింహులు, నరేందర్, రవితేజ, ప్రదీప్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి

బషీరాబాద్, సెప్టెంబర్ 30 : చేపలు పట్టేందుకు వాగుకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందినట్లు బషీరాబాద్ ఎస్సై గఫార్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు.. జీవన్గి గ్రామానికి చెందిన మొగులప్ప(33) రెండు రోజుల క్రితం గ్రామ శివారులో ఉన్న వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి తరగతికో ఉపాధ్యాయుడు తప్పనిసరి

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 30: ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలని ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్, కార్యదర్శి గోపాల్ అన్నారు. చేవెళ్లలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టీఎఫ్) చేవెళ్ల మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం విడుదల చేసి జీవో 25 అశాస్త్రీయంగా ఉందన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షుడిగా కుమార్, అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, శ్రీనివాస్, కోశాధికారిగా గురురాజశేఖర్, మహిళా అధ్యక్షురాలిగా అనసూయను ఎన్నుకొన్నారు. సమావేశంలో రాంచంద్రయ్య, లక్ష్మీనారాయణ, రమేశ్, సంతోశ్, సుధాకర్, వెంకటస్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 : ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఇబ్రహీంపట్నం పోచమ్మ బస్తీ సమీపంలోని శ్మశాన వాటికలో సోమవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారమందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకోవటంతో పాటు 6 సెల్‌ఫోన్లు, రూ.21,500నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపారు.

యాచారంలో..

యాచారం: మండల పరిధిలోని మొగుళ్ల వంపు–నందివనపర్తి గ్రామాల మధ్యన వ్యవసాయ పొలంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్‌వోటీ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. సీఐ శంకర్‌కుమార్ తెలిపిన వివరాలు.. పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. రహస్యంగా పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మొగుళ్ల వంపు, ఇద్దరు యాచారం గ్రామానికి చెందిన వ్యక్తులు ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.80,740 నగదు, 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరి సాగుపై విద్యార్థులకు అవగాహన

షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 30: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి విద్యార్థులకు వరి సాగుపై అవగాహన కల్పించారు. గ్రామ శివారులోని వరి పంట వద్దకు తీసుకెళ్లి వరి ఎలా పండిస్తారో క్లుప్తంగా వివరించారు. పంటల సాగుపై విద్యార్థులు అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన మహిపాల్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30: షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామస్తుడు ఈగ మహిపాల్‌రెడ్డి మనుమరాలు స్నితిక జన్మదినం సందర్భంగా సోమవారం నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, స్టేషనరీ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ గౌడ్, పాఠశాల కమిటీ మాజీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

సాంబారు రుచి చూస్తున్న ఎంఈవో హరిలాల్

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో హరిలాల్ అన్నారు. సోమవారం మండలంలోని నాందార్‌పూర్, చౌదర్‌పల్లి సీపీఎస్, యూపీఎస్, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించారు. వారానికి మూడు గుడ్లు కచ్చితంగా ఇవ్వాల